


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబరు 8, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-


# మా టార్గెట్ 2024



**ప్రజలే బీఆర్‌ఎస్ ఎజెండా.. అధికారం పరమావధి కాదు**

**సుదీర్ఘ మథనం తర్వాతే టీఆర్‌ఎస్ పేరు మార్పు**

**తెలంగాణ కేంద్రంగానే బీఆర్‌ఎస్ కార్యకలాపాలు**

**సీఎంగా ఉంటూనే కేసీఆర్ దేశవ్యాప్తంగా ప్రచారం**

**8 ఏండ్లలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ**

**దేశమంతా తెలంగాణ మాడల్‌ను వివరిస్తాం**

**ఉత్తర భారతం అంగీకరించదనేది అబద్ధం**

**సరిహద్దు రాష్ట్రాల నుంచి ప్రస్థానం ప్రారంభం**

**మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి కేటీఆర్**

హైదరాబాద్ : అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ మాడల్‌ను దేశమంతా పరిచయం చేస్తామని ఐటీ, పురపాలక శాఖల మంత్రి, టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సుదీర్ఘ మథనం తర్వాతే బీఆర్‌ఎస్‌ను స్థాపించారని చెప్పారు. 21 ఏండ్ల కిందట టీఆర్‌ఎస్‌ను స్థాపించినప్పుడు కూడా ఇలాగే అనుమానించారని, ఆయన సారథ్యంలో ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించడమే కాక, దేశంలోనే అగ్రశ్రేణి రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్‌ను సైతం ముందుచూపుతో ఏర్పాటు చేశారని, 2024 సార్వత్రిక ఎన్నికలే తమ టార్గెట్ అని స్పష్టం చేశారు. మంత్రి కేటీఆర్ శుక్రవారం ప్రగతి భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ కేంద్రంగానే బీఆర్‌ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ హయాంలో 8 ఏండ్లలో దేశం అధోగతి పాలైందని, ఆయన ప్రధానిగా కాకుండా ప్రచార మంత్రిగా మారిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని, రాహుల్ గాంధీది జోడో యాత్ర కాదని.. చోడో యాత్ర అని అన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ముందుకు సాగుతుందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. అందుకోసం తమ కార్యక్షేత్రాన్ని ఎంచుకున్నామని తెలిపారు. 'అరవింద్ కేజ్రీవాల్ పార్టీ మొదట్లో ఢిల్లీలో ఉండె. ఆ తరువాత పంజాబ్‌లో..ఇప్పుడు హర్యానా.. ఆ చుట్టుపక్కల రాష్ట్రాల్లో విస్తరిస్తున్నది. అలాగే మేం కూడా. టీఆర్‌ఎస్ ప్రభుత్వం పనితీరును తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక ప్రజలకు తెలుసు. మహారాష్ట్రలో వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మా కార్యక్షేత్రం అక్కడే. అలాగే కార్ణటకలో జేడీఎస్ నేత కుమారస్వామి కలిసి వస్తామని చెప్పారు.

### 21 ఏండ్ల కింద ఇలాగే అన్నారు

దేశంలోని వివిధ పార్టీల రాజకీయ నేతలు, ప్రజాసంఘాలు, ఆర్థికవేత్తలు, వ్యవసాయ నిపుణులు.. పలు రంగాల మేధావులతో సీఎం కేసీఆర్ ఆరేడు నెలలు సుదీర్ఘ సమాలోచన చేసి బీఆర్‌ఎస్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకొన్నారని మంత్రి కేటీఆర్ చెప్పారు. బీఆర్‌ఎస్‌పై కొందరు విమర్శలు చేస్తున్నారని, ఇవన్నీ తమకు సహజమేనని మంత్రి కేటీఆర్ అన్నారు. 'ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని 21 ఏండ్ల కిందట నమ్మి, టీఆర్‌ఎస్‌ను స్థాపించిన వ్యక్తి సీఎం కేసీఆర్. ఇప్పటిలాగే అప్పుడూ అనేక విమర్శలు వచ్చాయి. రాజకీయ అవకాశవాదంతో పార్టీ పెట్టారంటూ అనేక అవమానాలకు గురిచేశారు. ఆయన వల్ల ఏమవుతుందిలే అని కించపరిచారు' అని గుర్తుచేశారు. కేసీఆర్ వల్ల తెలంగాణ ఏర్పాటై పదవులు పొందినవాళ్లు.. తెలంగాణ అద్భుతంగా నిర్మాణమైన తర్వాత.. ఇప్పుడు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. 'కమిట్‌మెంట్.. కంటెంట్.. విజన్ ఉన్న నాయకుడు పార్టీ పెడితే ఏమవుతుందో, అన్ని ప్రతికూలతల మధ్య ఏం చేయగలరో గొప్ప ఉదాహరణ టీఆర్‌ఎస్. మనీ పవర్‌లేదు.. మజిల్ పవర్‌లేదు.. మీడియా పవర్ లేదు.. మాస్ బేస్ కూడా లేని ప్రతికూలతల మధ్య పార్టీ పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్' అని పేర్కొన్నారు.

### అనుమానాలు, అవమానాల మధ్య పాలన

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ వారికి పాలన రాదని, తెలివి లేదని, ప్రజలకు వీళ్లేం న్యాయం చేస్తారని, అసలు రాష్ట్ర మనుగడ ఉంటుందా? అని.. అనేక అనుమానాలు, అవమానాల మధ్య పాలన ప్రారంభించామని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. కానీ ఎనిమిదేండ్లలోనే అనేక విప్లవాత్మక పథకాలతో దేశానికి దశను.. దిశను చూపే స్థాయికి తెలంగాణ ఎదగటం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 25 లక్షల పంపుసెట్లున్నా, భారీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులున్నా తట్టుకుంటూ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వొచ్చని నిరూపించామని తెలిపారు. 'ఈ రోజు సాంకేతిక కారణాల వల్ల పావుగంట కరెంట్ పోతేనే ఆగమాగం అవుతున్నాం. విద్యుత్తు అధికారులంతా ఏం చేస్తున్నారని ఫోన్లు, మేసేజ్‌లు వస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో 7–8 గంటలే.. అదీ దశలవారీగా కరెంటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి ఉన్నదా?' అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా, రైతు వేదికలు, రైతుబంధు సమితులు ఇలా అనేక రైతు అనుకూల విధానాలు అమలు చేసి వ్యవసాయం దండుగ కాదు పండుగ అని లాభసాటిగా చేసి చూపిన నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు.



# మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల

**టీఆర్‌ఎస్ అభ్యర్థిని ప్రకటించిన కేసీఆర్.. ప్రభాకర్‌రెడ్డికి పార్టీ బీ ఫాం అందజేత**

హైదరాబాద్ : మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్‌ఎస్ (బీఆర్‌ఎస్) అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శుక్రవారం ప్రకటించారు. హైదరాబాద్‌లో ఆయనకు బీ ఫాంను, ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ నిధి నుంచి రూ.40 లక్షల చెక్కును అందించారు. అభ్యర్థిగా అవకాశమిచ్చినందుకు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు ప్రభాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తుశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మునుగోడు బరిలో టీజేఎస్: కోదండరాం



హైదరాబాద్ : మునుగోడు ఉప ఎన్నికలో తెలంగాణ జనసమితి(టీజేఎస్) పోటీలో ఉంటుందని, పార్టీ తరఫున అభ్యర్థిని బరిలో దింపుతామని టీజేఎస్ అధినేత కోదండరాం వెల్లడించారు. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. మునుగోడు కాంగ్రెస్ సీరియస్‌గా ప్రచారం చేయడం లేదని, అందుకే తాము బరిలోకి దిగుతున్నామని చెప్పారు. అయితే, ఉద్యమకారుల తరఫున ఉమ్మడి అభ్యర్థిగా గద్దర్ నిలబడితే తాము కూడా ప్రచారం చేస్తామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మునుగోడులో టీజేఎస్ అభ్యర్థిగా పార్టీ అధికార ప్రతినిధిపల్లె విజయ్ కుమార్‌ను ఎంపిక చేసే అవకాశం ఉందని టీజేఎస్ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, టీజేఎస్ ఉపాధ్యక్ష పదవికి వెంకట్‌రెడ్డి రాజీనామా చేసినట్లు తెలిసింది.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే జాతీయ రాజకీయాలు



హైదరాబాద్ : సీఎం కేసీఆర్ తన పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జాతీయ రాజకీయాల పాట పాడుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, కష్టాల్లో ఉన్న కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని తెలిపారు. టీఆర్‌ఎస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని, కేసీఆర్ వచ్చే ఏడాదిలోగా ఆత్మహత్య చేసుకోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిగిలో మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ట్రిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ చైర్మన్ రిత్విక్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలు కష్టనష్టాలను భరిస్తూ పార్టీ కోసం పని చేస్తున్నారని, అధికార పార్టీ నాయకులు కేసుల్లో ఇరికించినా, నష్టం కలిగించినా.. మరో ఏడాదిపాటు పని చేయాలని సూచించారు.



# విద్యావ్యవస్థ కాషాయమయం!

బెంగళూరు : ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్‌ఈపీ (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ) నాగ్‌పూర్ ఎడ్యుకేషన్ పాలసీని తలపిస్తోందని పలువురు విద్యావేత్తలు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర శుక్రవారం మండ్య జిల్లాలో సాగింది. విద్యావేత్తలు, ఉపాధ్యాయులతో రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా ఇష్టాగోష్టి నిర్వహించారు. నేషనల్ లా స్కూల్ అధ్యాపకులు మాట్లాడుతూ, ఎన్‌ఈపీ అమలులోకి వచ్చాక మూడు సమస్యలు తీవ్రరూపం దాల్చాయన్నారు. విద్య కాషాయీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ ఊపందుకుందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్వహణలోని పాఠశాలల అభివృద్ధి అంతంతమాత్రంగా ఉందన్నారు. హిజాబ్ వివాదం కారణంగా 22 వేల మంది బాలికలు పాఠశాలలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

# మునుగోడులో రాజగోపాల్ రెడ్డి గెలుపు తథ్యం

**రెండవ స్థానం కోసం టిఆర్‌ఎస్ కాంగ్రెస్ పోటీ**

**రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే దిగి వచ్చిన టిఆర్‌ఎస్ సర్కార్**

**బిజెపి నాయకుడు బద్దుల మురళి కృష్ణ యాదవ్**



వార్త మిర్రర్ ప్రతినిధి: మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం తథ్యమని బద్దుల మురళీకృష్ణ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలలో రెండవ స్థానం కోసమే అధికార టీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలో పోటీ పడుతున్నాయని అన్నారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే టిఆర్‌ఎస్ ప్రభుత్వం దిగి వచ్చిందని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి పట్ల టిఆర్‌ఎస్ ప్రభుత్వం మొదటి నుంచి సవతి తల్లి ప్రేమ నీ ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. రాజన్న రాజీనామాతో దిగివచ్చి, చౌటుప్పల్ తంగడపల్లి రోడ్డును పునర్ నిర్మించింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. అలాగే 8 ఏళ్ల అనంతరం వృద్ధులకు నూతన పింఛన్లు మంజూరు చేసింది నిజం కాదా అంటూ నిలదీశారు. ప్రజల్లో రాజన్న కు లభిస్తున్న ఆదరణ చూసే, మిగిలిన అభివృద్ధి పనులను అటకెక్కించారని బద్దుల మురళీకృష్ణ యాదవ్ విమర్శించారు. అధికార పార్టీ అభివృద్ధి పనులను ఎన్ని అడ్డుకున్నప్పటికీ, ప్రజా సంక్షేమం మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే రాజన్న ని ఈ ఉపఎన్ని కలలో ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన అన్నారు. సంస్థాన్ నారాయణపురం లో భారీ మెజారిటీని అందించే దిశగా తమ వంతు కృషి తాము చేస్తామని బద్దుల మురళీకృష్ణ యాదవ్ తెలిపారు.


విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

**వార్త మిర్రర్ న్యూస్ ఛానల్**

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జి

919949222450

## కోనాయిపల్లిలో రెడ్డి సంఘం అధ్యక్షుడిగా అక్కేనపల్లి తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు



వార్త మిర్రర్,04 అక్టోబర్ : సిద్దిపేట జిల్లా కొండపాక మండలం కోనాయిపల్లి గ్రామం అక్కెనపల్లి తిరుపతిరెడ్డి రెడ్డి సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఉపాధ్యక్షులుగా సిద్దెంకి సాయి రెడ్డి ప్రధాన కార్యదర్శిగా అక్కేనపల్లి (చిన్న) వెంకటరెడ్డి కార్యదర్శిగా అక్కెనపల్లి వెంకటరెడ్డి క్యాషియర్ గా సిద్దేంకి సుఖేందర్ రెడ్డి 25 మంది సభ్యులతో కోనాయిపల్లి లో మొట్టమొదటిసారిగా రెడ్డి సంఘం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో మొట్టమొదటి అధ్యక్షునిగా అక్కేనపల్లి తిరుపతిరెడ్డి గారిని ఎన్నుకోవడం ఆయన మాట్లాడుతూ రెడ్డిలందరికీ అన్ని విధాలుగా మంచి చేస్తానని మాట్లాడడం జరిగింది అలాగే రెడ్డి భవనానికి నా వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది

## మునుగోడు ప్రచారానికి బయలుదేరిన పర్యావరణ పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు మల్కేడి బలిసిల్లాల్

### హరీష్ రావు కలిసిన మల్కేడి బన్సలాల్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి మునుగోడు ప్రచారానికి బన్సీకి మంత్రి హరీష్ ఆహ్వానం మునుగోడు ఎన్నికల ప్రచారం లో పాల్గొనాలని తెలంగాణ పర్యావరణ పరిరక్షణ, బాయోడి జిల్ అభివృధి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మల్కేడి బన్సిలాల్ కు రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సూచించారు.శుక్రవారం ఉదయం మంత్రి హరీష్ రావు ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బ న్సి లాల్ మర్యాద పూర్వకంగా కలిశారు.పుష్ప గుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎన్నికల ప్రచారానికి తన వెంట రావాలని మంత్రి హరీష్ రావు కోరారు అందుకు మంత్రి హరీష్ కు బన్సీ లాల్ కృతజ్ఞతలు తెలిపారు. మును గొడులో బి ఆర్ ఎస్ విజయం కాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు



## కిడ్నీవ్యాధితో బాధపడుతున్న దువ్వాసి బాల చంద్రయ్య కు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేయూత

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన దువ్వాసి బాల చంద్రయ్య గత కొన్ని రోజుల నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ శ్రీ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తన పౌండేషన్ సభ్యుల ద్వారా 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మల్లయ్య దొబ్బల వెంకటయ్య, కొండల్ చంద్ర శేఖర్, జగన్, శ్రీశైలం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## దివ్యాంగులకు పింఛన్ కార్డులు పంపిణీ చేసిన ఎంపీపీ జ్యోతి పాండు

కందుకూర్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆసరా దివ్యాంగుల మరియు వీడో 57 సంవత్సరాలు నిండిన వాళ్లకి కొత్త పింఛన్లు పంపిణీ చేయడం జరిగినది




## అగ్రకులాలు దళితునిపై దాడి

### ఖండిస్తున్న జిల్లా కన్వీనర్ పోలరాజు

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఎర్రవల్లి గ్రామదళిత సర్పంచ్ సాయి కుమార్ పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలరాజు జిల్లా కన్వీనర్ మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఇంకా అక్కడక్కడ దళితుల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయి దుండగులను కఠినంగా శిక్షించాలని మరొకసారి ఇలాంటి ఘటన జరిగితే తీవ్ర పరిగణన తప్పదని హెచ్చరిస్తున్నాం. దళితులు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న సమయంలో దాడులు చేయడం ఎంతవరకు సమంజసం ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తక్కలపల్లి అంకయ్య పూల జంగయ్య తదితరులు పాల్గొన్నారు



## యాక్సిడెంట్ అయిన బాధితుడికి సహాయం అందేలా చూసిన ఎమ్మెల్సీ అనుచరుడు సురేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తాండ్ర గ్రామంలో కమల రామస్వామి కి జరిగిన యాక్సిడెంట్ విషయంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అనుచరుడు సురేందర్ రెడ్డి సిఐ తోటి మాట్లాడి పిలిపించి 65 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## కుర్మిద గ్రామంలో చెరువు కట్ట తేగడంతో పంటపొలాలు పూర్తిగా నష్టం

### స్థానిక అధికారులతో మాట్లాడిన మాజీమంత్రి చితారంజన్‌దాస్



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల కుర్మిద్ద గ్రామంలో నిన్న రాత్రి కే ఎల్ ఐ కాల్వ కట్ట తెగిపోయి రాత్రి నుంచి వందల ఎకరాల పొలాలు మునిగిపోవడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి తాలూకా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మాజీమంత్రి జక్కుల చిత్తరంజన్ దాస్ స్వయంగా కుర్మిద గ్రామానికి వెళ్లి మునిగిపోయిన పంటలను మరియు తెగిపోయిన కట్టను పరిశీలించి కె ఎల్ ఐ గురించి జిల్లా అధికారులతో స్థానిక ఎమ్మార్వో తో మాట్లాడం జరిగింది. తెగిపోయిన కాలువను వెంటనే మరమ్మత్తు చేయించాలని మాజీ మంత్రి గారు అధికారులకు సూచించడం జరిగింది. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది

## బస్వాపురం గ్రామానికి చెందిన రైతు తనకు రైతుబంధు రావడంలేదని ఆవేదన



### చలించిన ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డి రైతుకు లక్ష రూపాయలు అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట మండలం బస్వాపురం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కి రైతు కలసి రైతుబంధు రావడంలేదని వ్యవసాయానికి చాలా ఇబ్బందులు పడుతున్నానని తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి తన భువనగిరి క్యాంప్ ఆఫీస్ కు పంపించి రైతుకు లక్ష రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి కేశవపట్నం రమేష్ గ్రామ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య ఎనబోయిన సత్యనారాయణ వెంకటేష్ ఉడుత ఆంజనేయులు గూడూరు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి ప్రకటనకు తెరాస సంబరాలు

### కుసుకుంట్ల విజయం తధ్యమన్న టిఆర్ఎస్ నాయకులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడు అభ్యర్థిగా కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని ప్రకటించిన నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.వారు మాట్లాడుతూ మునుగోడు అభ్యర్థిని కుసుకుంట్ల కు టికెట్టు ఇచ్చినందుకు మునుగోడు గడ్డ మీద టిఆర్ఎస్ జెండా ఎగురుతది అత్యధిక మెజార్టీతో ఆయనను పార్టీ కార్యకర్తలము. కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్, బీజేపీ ని దెబ్బ కొట్టి డబ్బు ప్రలోభాలకు ప్రజలను మభ్యపెడుతు పార్టీ లకు ఆహ్వానిస్తూ కుట్రలు చేస్తున్న ఇతర పార్టీలను తరిమికొట్టి పాతరేసి.మునుగోడు లో టిఆర్ఎస్ జెండా ఎగిరెలా మేమంతా పోరాడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,స్థానిక సర్పంచ్ శికీలా మెట్ల శ్రీహరి, కత్తుల లక్ష్మయ్య,లారీ బిక్షం,బాలు నాయక్,తెలంగాణ బిక్షం,సోమన బోయిన శేఖర్,దూసరి వెంకటేష్, ఉప్పల ఆంజనేయులు,గడ్డం నరేష్,కొప్పు రామకృష్ణ,కుందారపు యాదయ్య, పాలకుర్లా స్వామి తదితరులు పాల్గొన్నారు





## మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ను రిబ్బన్ కటింగ్ చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మునుగోడు వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : మునుగోడు ఎలక్షన్ సందర్భంగా జనగామ గ్రామం పంచాయతీ కి ఇంచార్జిగా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నియమించడం జరిగింది కావున జనగామ గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీద టిఆర్ఎస్ పార్టీ ఆఫీసును రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమనగలు మార్కెట్ చైర్మన్ నాలాపూర్ శ్రీనివాస్ రెడ్డి మాడుగుల మండల్ పార్టీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి సర్పంచ్ లు ఎంపీటీసీ లు పార్టీ ప్రెసిడెంట్లు వార్డ్ నెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మునుగోడులో కుసుకుంట్లదే విజయం

### టీఆర్ఎస్ సీనియర్ ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల వార్తా మిర్రర్: మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రకటించారనీ గెలుపు తధ్యమని టీఆర్ఎస్ సీనియర్ నేత కూనురు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. ఉద్యమకారుడిగా పార్టీ ఆవిర్భావ కాలం నుంచి కొనసాగుతూ క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డినే కోరుకుంటూ న్నారు స్థానిక నాయకులు, కార్యకర్తలు, జిల్లా పార్టీ నాయకత్వం, నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను, సర్వే రిపోర్ట్ లను పరిశీలించిన మీదట సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. మునుగోడు నియోజిక వర్గం లో సీఎం కేసీఆర్,మంత్రులు కేటీఆర్,గుంతకండ్ల జగదీష్ రెడ్డి నాయత్వంలో భారీ మెజిటీతో గెలవడం ఖాయమని మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్,మాజీ ఏమెల్సి కర్నె ప్రభాకర్ లు సీఎం కేసీఆర్ సూచన మేరకు టీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తారని, దేశవ్యాప్తంగా త్వరలో బిజెపికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రూపాంతరం చెంది గట్టి పోటీ ఇచ్చి విజయం సాధిస్తుందని సంజయ్ దాస్ గౌడ్ అన్నారు





## ఎర్రకుంట గ్రామంలో బిజెపి బూతు కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : సర్వేల్ గ్రామపరిధిలో గల ఎర్రగుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ నూతన బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్నీ బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రెటరీ సర్వేలు శక్తి కేంద్రా ఇన్చార్జి జక్కల రాజు యాదవ్,సర్వేలు అధ్యక్షుడు గుండె మల్లేష్ యాదవ్,సీనియర్ నాయకులు భాస్కరా నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీర్ పేట కార్పొరేటర్ బచ్చనబోయిన పద్మ నరసింహ యాదవ్ విచ్చేసి ఆయన సమక్షంలో నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వర్ధం గాలయ్య యాదవ్,ఉపాధ్యక్షులుగా పసుల రాజు గౌడ్,బొబ్బల కృష్ణ,వర్ధం నవీన్, ప్రధాన కార్యదర్శి వర్ధం రమేష్,బొబ్బల లింగస్వామి,కార్యదర్శి లు గా వర్ధం నర్సింహా, వర్ధం పెద్దరాజు, సభ్యులుగా పసుల లింగస్వామి,వర్ధం శివయ్య, మల్లయ్య,లింగయ్యలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## తీగల కృష్ణారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు

హస్తినాపురం వార్త మిర్రర్ : హస్తినాపురం విజయదశమి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ పలువురు టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియ జెజయడం జరిగింది.



## టీఆర్ఎస్‌ను భారత రాష్ట్ర సమితి పార్టీగా ప్రకటించడాన్ని స్వాగతిస్తూన తీగల కృష్ణారెడ్డి

హస్తినాపురం వార్త మిర్రర్ : హస్తినాపురం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ పార్టీని భారత రాష్ట్ర సమిత పార్టీగా ప్రకటించడాన్ని స్వాగతిస్తూ మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ సభ్యులు తీగల కృష్ణా రెడ్డి ఈ రోజు తన క్యాంప కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పితామహుడు, అలుపెరుగని ఉద్యమ నాయకుడు, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ మహోత్తర కార్యక్రమంలో నియోజకవర్గం సర్పంచులు మాజీ సర్పంచులు ఏం పి టీ సి లు టీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## మునుగోడు ఉప ఎన్నిక టిఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నిక టిఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కెసిఆర్ నియమించడంతో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశీస్సులు తీసుకున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు లో గులాబీ జెండా ఎగురవేసి మీ ముందుకు వస్తానని హామీ ఇచ్చారు మునుగోడు ప్రజలు నా వైపే ఉన్నారని భీమ వ్యక్తం చేశారు.

## కూసుకుంట్ల గెలుపుకు కృషి చేస్తాం. మునుగోడు లో గులాబీ జెండా ఎగరవేస్తాం. మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్



హైదరాబాద్ : వార్త మిర్రర్. సీఎం కేసీఆర్‌తో శుక్రవారం నర్సయ్య గౌడ్, కర్నె ప్రభాకర్ భేటీ అయ్యారు. మునుగోడు తెరాస టికెట్‌ను బూర నర్సయ్య, కర్నె ప్రభాకర్?లు ఆశించారు. అయితే దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడులో తెరాస విజయానికి అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో నేతలందరికీ అవకాశాలు ఉంటాయని హామీఇచ్చారు. సీఎం వారికి సర్దిచెప్పడంతో కూసుకుంట్ల గెలుపు కోసం కృషి చేస్తామన్న నర్సయ్య, కర్నె ప్రభాకర్ పేర్కొన్నారు.

## కర్నె కు అన్యాయం జరుగుతుందని తెలిసే బిజెపిలో చేరా



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ కి అధిష్టానం అన్యాయం చేస్తుందని ముందుగానే గ్రహించి బిజెపిలో చేరినట్లు బిజెపి మండల నాయకుడు ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ తెరాస పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ లో పనిచేస్తున్న కర్నె ప్రభాకర్ అనుచరుడిగా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశానని కానీ తమ నాయకుడిని పార్టీ నాయకత్వం గుర్తించకపోవడం ఉప ఎన్నికల్లో బీసీ నాయకుడికి కాకుండా రెడ్డి నాయకులకు పార్టీ పెద్దపీట వేయడం తనను కలిచి వేసిందన్నారు. కెసిఆర్, కర్నె ప్రభాకర్ కి అన్యాయం చేయడం మునుగోడు అభివృద్ధి కోసం రాజీనామా చేసిన రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం బిజెపి పార్టీలో చేరిన టు తెలిపారు. రాజగోపాల్ రెడ్డి గెలుపుకు తన వంతు కృషి చేస్తానని మునుగోడు గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటాం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామిగౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా కులుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని నియమించిన కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ. మునుగోడు ఎన్నికల్లో పూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు నీళ్ల లింగస్వామి గౌడ్. మునుగోడు ప్రజలు అభిమానించే నాయకున్ని కెసిఆర్ ప్రకటించారని ఆనందం వ్యక్తం చేశారు ప్రతి గ్రామంలో బాణ సంచాలు కాలుస్తూ కార్యకర్తలు ఉత్సాహంతో ఎన్నికల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు

## నా అవసరం జాతీయ రాజకీయాల్లో ఉంటుందని కేసీఆర్ చెప్పారు

### మునుగోడు టికెట్ ఆశించడంలో తప్పులేదు: మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



యాదాద్రి వార్త. మిర్రర్ : మునుగోడు అభివృద్ధి చెందాలంటే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకోవాలి అని అన్నారు బూర నర్సయ్య గౌడ్ మునుగోడు టికెట్ ఆశించడం తప్పులేదని అన్నారు కెసిఆర్ నాతో జాతీయ రాజకీయాల్లో ఉండాలని చెప్పారు. నేను ఎప్పుడూ పార్టీ ఆదేశాలను పాటిస్తానని చెప్పారు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించడానికి కృషి చేస్తానని అన్నారు

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



రంగారెడ్డి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మంత్రి కేటీఆర్ ను కలిసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

## మాసిధ్ అధ్యక్షులు మాసుం ఆధ్వర్యంలో మిలాదున్ నభి వేడుకలు



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో మిలాదున్ నబి వేడుకలు ఆమనగల్లు పట్టణంలోని జామ మస్జీద్ అధ్యక్షులు మహమ్మద్ మాసూమ్ ఆధ్వర్యంలో మిలాదున్ నబి వేడుకలు ఘనంగా నిర్వస్తినట్లు తెలిపారు. ఈ సందర్బంగా శనివారం రోజు రాత్రి జామ మస్జీద్ లో జాగరణ,ప్రత్యక నమాజులు,దువా,బయన్ లు జరుగుతాయి అని అన్నారు.ఆదివారం ఉదయం 10 గంటలకు జామ మస్జీద్ నుండి బారి ర్యాలీ నిర్వహించి అనంతరం మైనారిటీ షాదీఖానాలో అన్నదాన కార్యక్రమము చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముస్లిం మైనారిటీ నాయకులూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ జామ మస్జీద్ అధ్యక్షులు మహమ్మద్ మాసూమ్ కోరారు

## టిఆర్ఎస్ శ్రేణుల సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కరరావు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ ప్రకటించడంతో టిఆర్ఎస్ శ్రేణులు చౌటుప్పల్ పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కొన్ని రోజులుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 2011 నుంచి టిఆర్ఎస్ కార్యకర్త గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఒకసారి శాసనసభ్యుడిగా గెలుపొందారు అని అన్నారు. గత ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగకపోవడంతో ఈసారి తిరిగి టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకొని ప్రజలు అభివృద్ధి చెందాలని అనుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని 50 వేల ఓట్ల మెజారిటీ తో గెలిపించుకుంటామని అందుకు టిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరికలు



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ మునుగోడు లో భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని కెసిఆర్ కి దిమ్మతిరిగెల మునుగోడు ప్రజలు బుద్ధి చెప్తారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ అన్నారు.మండలంలోని చిల్లపురం,పుట్టపాక గ్రామ శాఖల ఆధ్వర్యంలో 200 మంది వివిధ పార్టీలకు చెందినటువంటి వారిని ఈటెల రాజేందర్ సమక్షంలో ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అదేవిధంగా గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి. జెండా ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు లో బిజెపి జెండా ఎగరేసి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు బీజేపీ పార్టీ నుండి అసెంబ్లీ కి పంపి కేసిఆర్ కి మంచి షాక్ ఇచ్చేలా కార్యకర్తలు గట్టి గా గెలుపుకోసం పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగిడి మనోహర్ రెడ్డి,కాసం వెంకటేశ్వర్లు,రమేష్ రాథోడ్,దొనూరి వీరారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జక్కల విక్రమ్ యాదవ్,సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్,ఆత్కూరి రాములు,తంగళ్ళ సత్తయ్య, భాస్కర్ నరసింహ,కొండేటి నరసింహ,నోముల మాధవ రెడ్డి,జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, ఆత్కూరి యాదగిరి,బద్దం యాదయ్య,ముద్దంగుల నరసింహ,పుట్టపాక గ్రామ బండమీది కిరణ్,ఈదుల కిరణ్,బాలరాజు,శీను,దశరథ,రాజు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నుండి టిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయానికి మీరంతా పనిచేయాలని సీఎం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా ప్రతి ఒక్క కార్యకర్త ముందుండాలన్నారు. డబ్బులకు ప్రజలను మభ్యపెడుతూ ఇతర పార్టీ నాయకులు చేసే వాటిని తరిమికొట్టాలన్నారు.మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, జెడ్పిటిసి వీరమల్ల భానుమతి, వెంకటేష్ గౌడ్, సర్పంచ్ శికీలా మెట్ల శ్రీహరి,పిఎసిఎస్ జక్కిడి జంగారెడ్డి,కత్తుల లక్ష్మయ్య,ఇంద్రసేనా రెడ్డి,లారీ బిక్షం,చిలువేరు బిక్షం విడెం సాయి కిషోర్ చిలివేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# దేశం మొత్తం కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

**కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి**

**తెలంగాణ లో అమలయ్యే సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇస్తున్నారా**

**రాజగోపాల్ రెడ్డి ఎంపి,గా ఎమ్మెల్యే, గా వుండి మునుగోడుకు ఏంచేశారని నిలదీత**



చౌటుప్పల్, వార్త మిర్రర్: : దేశం మొత్తం కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అందుకే దేశ రాజకీయాలకు వెళ్తున్నారని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం ఆరేగూడెం,గ్రామాన్ని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సందర్శించారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రజలకు టిఆర్ఎస్ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల్లో బీజేపీ,కాంగ్రెస్ పార్టీ లు లేవని కేవలం భారత్ రాష్ట్రీయ సమితి మాత్రమే వుందని అన్నారు. ప్రజలకు కెసిఆర్ పై నమ్మకముంది, కాబట్టే కెసిఆర్ జాతీయ పార్టీ తో ప్రజల్లోకి వెళ్తున్నాడని అన్నారు.రాజగోపాల్ రెడ్డి 22 వేల కోట్ల కాంట్రాక్టులు కోసమే ఉప ఎన్నిక తెచ్చాడని. కోమట్ రెడ్డి బ్రదర్స్ వైఎస్ఆర్ వున్నపుడు కాంట్రాక్టులు పట్టి కొన్ని కోట్లు సంపాదించారని అన్నారు. నమ్ముకున్న పార్టీ ప్రజలను మోసం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ఉప ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాదని అన్నారు. కులాలకు మతాలకు చిచ్చుపెట్టే బిజెపి పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి దమ్ముంటే మునుగోడు నియోజక వర్గానికి కేంద్రం నుండి 100 కోట్ల అభివృధి నిధులు తేవాలని సవాల్ విసిరారు. కెసిఆర్ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని.గతంలో నీళ్ళు,నిధులు వుండేవి కావని కెసిఆర్ వచ్చాక అన్ని సమర్చుకున్నాం అన్నారు. 57 సం వారికి కెసిఆర్ పెద్ద కొడుకుల ఆసరా పింఛన్లు రైతులకు రైతుబంధు ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు పెన్షన్లు 200 ఇచ్చేవారని, కానీ మన కెసిఆర్ 2000 ఇస్తున్నారని తెలియజేశారు.రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ఎంపి గా వుండి,ఎమ్మెల్యే గా వుండి మునుగోడుకు ఏమి చేశారని ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ మనకు మహాత్ముడి తో సమానం అని. దళితులకు దళిత బంధు తో 10 లక్షల రూపాయలతో 40 రకాల వ్యాపారాలు చేసుకునేలా వసతి కల్పించిన నేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ లో అమలు అయ్యే సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇస్తున్నారా ఒక్కసారి భాజపా నాయకులు సమాధానం చెప్పాలన్నారు.బీజేపీ పార్టీ కి ఓటేస్తే వ్యవసాయ బావి మోటార్లకు మీటర్లు వస్తాయని డీజిల్, పెట్రోల్, వంట నూనె, రేట్లు ఆకాశాన్ని అంటుతాయన్నారు. మునుగోడు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ప్రజలంతా ఓటు వేసి మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆరెగూడెం గ్రామ సర్పంచ్ చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ జాల మమత మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనపల్లి ముత్తిరెడ్డి, నాయకులు హనుమయ్య, అనిల్ రెడ్డి, నాగిరెడ్డి, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మునగాల రాఘవరెడ్డి, దుర్గం రాజు, జాల శ్రీశైలం, ఎనపల్లి రంగారెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మునుగోడు బరిలో బీసీ సంక్షేమ సంఘం

### జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు ఉపఎన్నికల బరిలో బీసీ సంక్షేమ సంఘం పోటీ చేస్తుందని జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలను మోసం చేసిన పార్టీలకు బుద్ధిచెప్పాలని బహుజనులు అంత ఏకమై అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఇన్నిరోజులుగా అధికార పార్టీ బీసీ అభ్యర్థిని ప్రకటిస్తారని భావించినా బీసీలను మోసం చేసినందుకు పోటీలో ఉంటామని తెలిపారు.అనాదిగా బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా నష్టమే జరుగుతుందని అందుకే ప్రారంభ సూచికగా మునుగొడులో పోటీలో ఉంటున్నామని ప్రకటించారు. త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.



## పాకిస్తాన్ మీదుగా భారత్‌లోకి 1200 కోట్ల విలువైన హెరాయిన్!.. కేరళ తీరంలో పట్టేసిన ఎన్సీబీ

ఆఫ్ఘనిస్తాన్ నుంచి భారత్‌లోకి తరలిస్తున్న భారీ హెరాయిన్ షిప్‌మెంట్‌ను అధికారులు పట్టుకున్నారు. ఈ డ్రగ్స్‌ను భారత్, శ్రీలంకలో అమ్మడానికి ఒక ఇరానియన్ బోటులో తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. దీన్నుంచి ఒక శ్రీలంక బోటులోకి ఈ డ్రగ్స్‌ను తరలించాల్సి ఉందని, సదరు బోటును ట్రేస్ చేయడం కష్టంగా మారి ఉండేదని నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) అధికారులు తెలిపారు. భారత నేవీతో కలిసి ఆపరేషన్ చేపట్టిన ఎన్సీబీ అధికారులు ఈ డ్రగ్స్ షిప్‌మెంట్‌ను పట్టుకున్నారు. ఈ మొత్తాన్ని కేరళలోని కోచి తీసుకొచ్చారు. అలాగే ఆరుగురు ఇరానియన్ దేశస్థులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఈ డ్రగ్స్ ముందుగా పాకిస్తాన్ వెళ్లాయని, అక్కడ ఇరానియన్ బోటులో ఎక్కించి భారత్ తీసుకొచ్చారని అధికారులు తెలిపారు. ఈ డ్రగ్స్ ప్యాకెట్లపై ఉన్న గుర్తులు, ప్యాకింగ్ విధానం ఆఫ్ఘానిస్తాన్, పాకిస్తాన్‌లలోనే జరుగుతుందని వాళ్లు తెలిపారు. ఈ డ్రగ్స్ విలువ మార్కెట్‌లో రూ.1200 కోట్లు ఉంటుందని వెల్లడించారు.

# ప్రజలకు తాగునీరు రైతులకు సాగునీరు ఇచ్చింది కేవలం కేసీఆర్ ప్రభుత్వమే : మంత్రి మల్లారెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం కాట్రేవు గ్రామంలో సర్పంచ్ బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కార్మికశాక మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు ఘనస్వాగతం పలికారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ మునుగోడు ప్రజలు నమ్మి గెలిపిస్తే మోసం చేసిన ఘనుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.గతంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శాసన సభ్యులుగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గత మూడున్నర సంవత్సరాలలో చేసింది ఏమి లేదన్నారు.కాంట్రాక్టులకోసం మునుగోడు ప్రజలను ఢిల్లీలో తాకట్టు పెట్టిన ద్రోహి అని మండిపడ్డారు.కాంట్రాక్టులకు,స్వలాభంకోరకు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన రాజగోపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.దేశంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలుచేస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని దేశం మొత్తం కోరుకుంటుందని రాబోయే రోజులలో కేసీఆర్ దేశ ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తాడని కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి అన్ని రాష్ట్రాల నాయకులు స్వాగతిస్తున్నారని అన్నారు.మునుగోడు గడ్డపైన అధికమెజార్టీతో గులాబీ జెండా ఎగురవేసి దేశం మొత్తం గర్వపడేలా కూసుకుంట్ల గెలుపు ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతీ కుటుంబంలో ఏదో ఒక రూపంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథక లబ్ధిదార్లు ఉన్నారని రాబోయే రోజులలో మరింత అభివృద్ధి జరగాలంటే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేటర్ మంద సంజీవరెడ్డి, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు



మునగాల ప్రభాకర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చు మల్లయ్య,ప్రధాన కార్యదర్శి కడగంచి స్వామి,ఉపసర్పంచ్ బోయ యాదయ్య,వార్డు సభ్యులు బచ్చు శ్రీనివాస్,కవిత,బోయ ప్రేమలత,బచ్చు మహేష్,బచ్చు బిక్షం,బచ్చు శంకర్, రాజేందర్, ఆంజనేయులు, పవన్ కుమార్,మంకాల బాలమల్లయ్య,తదితరులు పాల్గొన్నారు

# కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించాలి: మంత్రి మల్లారెడ్డి



## రాజగోపాల్‌రెడ్డి గ్రామాలకు వస్తే గ్రామ ప్రజలు అభివృద్ధి పనులపై నిలదీయాలి

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం సైదాబాద్ గ్రామంలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి గ్రామస్తులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన కేసీఆర్ వెంట అందరూ కలిసి నడిచి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మునుగోడు లో జరిగే ఉప ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి ఆగిపోయిన అభివృద్ధి పనులను తిరిగి కొనసాగించేందుకు అవకాశం ఇవ్వాలని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన స్వార్ధ ప్రయోజనాల కోసం కాంట్రాక్టుల కోసం మునుగోడు నియోజకవర్గ ప్రజలను నట్టేట ముంచి బిజెపిలో చేరి మరలా మోసం చేయడానికి వస్తున్నాడని. గ్రామస్తులంతా అభివృద్ధి పనుల గురించి నిలదీయాలని అన్నారు.

# 28 సంవత్సరాల తర్వాత విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## నాటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

హుజూర్ నగర్ అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంప్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు విద్యనభ్యసంచి 28 సంవత్సరాల తర్వాత పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను శుక్రవారం అనుసూర్య గడ్డి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు 1993–1994 సంవత్సరంలో జడ్పీహెచ్ఎస్ (బాలుర) ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు మరియు నాటి ఉపాధ్యాయుల ప్రోత్బలంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులందరూ కలిసి ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకొని బహుమతులను కూడా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణమాచార్యులు కేవీఎన్ మూర్తి దేవరం రామిరెడ్డి సావిత్రి ఓరుగంటి నరసయ్య యతిపతి రావు మంగయ్య పాల్గొనగా విద్యార్థు పూర్వ విద్యార్థులు మఠంపల్లి జడ్పిటిసి జగన్ నాయక్ కోటేశ్వరరావు ఎల్బీనగర్ సీఐ నందిపాటి రాము యల్లావుల రాము



చంద్ర కిరణ్ ఆరూరి శ్రీనివాస్ వేముల కిరణ్ డి చంద్రశేఖర్ మట్టపల్లి రామరాజు కే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్, అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : మునుగోడు శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారానికి పర్యవేక్షణకు పలు గ్రామాలకు మున్సిపాలిటీ వార్డుల వారీగా ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ డిసిసి జెడ్పీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యేలకు శుక్రవారం బాధ్యతలను అప్పగించగా చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామానికి హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కి బాధ్యతలు అప్పజెప్పగా గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఉప ఎన్నికలలో పంతంగి గ్రామం టిఆర్ఎస్ కంచుకోటగా మునుగోడు నియోజకవర్గంలో నే మొదటి స్థానంలో ఉండేలా ప్రణాళికలను రచిస్తూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి తో ఉన్నారని ప్రజలు



అభివృద్ధిని కూడా గమనిస్తున్నారుకనుకనే ప్రజలు ఎల్లవేళలా కెసిఆర్ నాయకత్వాన్ని విజయాన్ని ఇస్తారని కనుక కార్యకర్తలు ఉత్సహంగా ఈ ఎన్నికలలో పని చేయాలని విజయం మనదే అని వారికి స్పష్టం చేశారు

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులు అరెస్ట్

**నల్లగొండ జిల్లా పోలీస్ జిల్లా యస్.పి రేమా రాజేశ్వరి ఐ పి యస్**

**నలుగురు నిందితులు అరెస్ట్..**

**వీరి వద్ద నుండి 862.350 కె.జి ల గంజాయి స్వాదీనం మొత్తం విలువ అందాజ 1,29,30,000/- రూపాయలు**

**ఒక డి.సి.యం,ఒక కారు,నాలుగు సెల్ ఫోన్లు స్వాదీనం .**



చిట్యాల. వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మరియు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతర నిఘా లో బాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది. చిట్యాల పోలీసులు విశ్వసనీయ సమాచారంతో నిన్న తెల్లవారుజామున చిట్యాల పిఎస్ పరిధిలోని ఎన్‌హెచ్ 65 లోని రైల్వే స్టేషన్ వెళ్ళు రోడ్డు వద్ద నిఘా పెట్టీ ఆంధ్ర ప్రాంతం నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఒక డి.సి.యం TS-12-UD-217. ఒక స్విఫ్ట్ డిజైర్ తెలుపు రంగు కారు TS-13-EV-2700 నెంబర్ లలో ఆపి తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు మొత్తం 862.350 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా వీరు చెప్పిన వివరాల ప్రకారం మహమ్మద్ హైదర్ అలీ, తండ్రిబీ ఖాదర్ అలీ, అని అందాజ రెండు నెలల క్రితం నాకు డ్రైవింగ్ ఫీల్డ్ లో ప్రతాప్ ద్వారా మహదేవ్ జాదవ్ ,శివాజీ రాథోడ్, వెంకట రాథోడ్ లు పరిచయం అయినారు.మహదేవ్ జాదవ్ పెట్టుబడి పెట్టి రాజమండ్రి నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమ గంజాయి వ్యాపారం చేస్తుంటాము అని,ఈనెల 6 న ఉదయం శివాజీ రాథోడ్ మహమ్మద్ హైదర్ అలీ కి ఫోన్ చేసి గంజాయి తీసుకొని రావడానికి రాజమండ్రి కి వెళ్ళాలి అని అందుకని నీతో పాటు గా అదనపు డ్రైవరు నసీరుద్దీన్ ఆసిఫ్ ను కూడా పంపిస్తున్నాను అని చెప్పగా మహమ్మద్ హైదర్ అలీ సరే అని.నసీరుద్దీన్ ఆసిఫ్ లు కలిసి డి.సి.యం %యూ–12–ఖణ%–2172 లో తీసుకొని రాజమండ్రి కి వెళ్ళి శివాజీ రాథోడ్ ఫోన్ చేయగా అక్కడ శివాజీ కి తెలిసిన రాజమండ్రి దగ్గర చింతూరు లో సురేష్,రమేష్ ల దగ్గర గంజాయిని తీసుకురమ్మని మహమ్మద్ హైదర్, నజిరొద్దిన్ ఆఫీస్ లకు చెప్పి వెనకాల ఒక స్విఫ్ట్ డిజైర్ కారు %యూ–13–జుఎ%–2700 లో గల కారు లో మొత్తం నలుగురు వ్యక్తులు శివాజీ రాథోడ్, వెంకట రాథోడ్, కారు డ్రైవరు మనోజ్ గురలే, చింటూ లు కారులో అక్కడికి వచ్చి వారు కారు వెనుక డిక్కీ లో 72 పాకెట్స్ నింపుకొని తరువాత డి.సి.యంలో క్యాబిన్ లో ఎవ్వరికీ అనుమానం రాకుండా డిక్కీ తయారు చేసి అందులో 358 పాకెట్స్ లోడ్ చేసుకొని అట్టి కారు డి.సి.యం కు ఎస్కార్ట్ గా భద్రాచలం, ఖమ్మం, సూర్యాపేట మీదుగా హైదరాబాద్ కు వెళుతూ 07 తారీఖున ఉదయం 7 గంటల సమయంలో డి.సి.యం లో ఉన్న ముగ్గురు వ్యక్తులు మహమ్మద్ హైదర్ అలీ నసీరుద్దీన్ ఆసిఫ్.అలాగే వెంకట రాథోడ్ లను ఆపి తనఖి చేయగా అక్రమంగా తరలిస్తున్న గంజాయినీ పట్టుబడి చేసి వెనకాల వస్తున్న స్విఫ్ట్ కారులో ఉన్న వారు పోలీస్ వారు ఆపగా చూసి శివాజీ రాథోడ్, చింటూ లు పారిపోగా డ్రైవరు అయిన మనోజ్ గురలే లను పట్టుకొని కేసు నమోదు రిమాండ్ పంపనైనది.నిందితుల వివరాలు మహమ్మద్ హైదర్ అలీ తండ్రి ఖాదర్ అలీ, వయసు (41)వృత్తి డ్రైవరు, నివాసం రంనస్ పూర, ఓల్డ్ సిటీ హైదరాబాద్, నసీరుద్దీన్ ఆసిఫ్,(27) వృత్తి డ్రైవరు,ప్రస్తుత నివాసం గుడిమల్కాపూర్, మహెదిపట్నం,హైదరాబాద్, స్వంత నివాసం మైదుకూరు పట్టణం,కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,వెంకట్ రాథోడ్(33)నివాసం జంగిగమ్మ త0డ, జంగి గ్రామం, శాంతాపూర్ మండల, ఔరాధ తాలూక, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, మనోజ్ గురలే,(32) వృత్తి. డ్రైవరు, నివాసంబీ చూడి బజార్, భేగం బజార్ హైదరాబాద్,స్థిర నివాసంబీ తడిఖేల్, డెగళూర్ తాలూక, నాందేడ్ జిల్లా,మహారాష్ట్ర అని తెలిపారు.పరారీలో ఉన్న.మహదేవ్ జాదవ్,శివాజీ రాథోడ్,సురేష్,రమేష్,చింటు ఉన్నట్టు వివరాలు ఇచ్చారు. ఈ కేసును ఛేదించిన నల్లగొండ డి.యస్.పి నరసింహ రెడ్డి అధ్వర్యంలో చిట్యాల సి.ఐ శివరాం రెడ్డి,చిట్యాల ఎస్.ఐ ఎన్. ధర్మ, HC-1244 శ్రీనివాస్ రెడ్డి, PC-3877 సాయి కుమార్, PC-3838 ఎండి. కలీమ్ మరియు HG-299 యాదయ్య మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందినీ యస్.పి అభినందిచినారు.



## బాల మల్లు టి ఎస్ ఐ ఐ సి పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్ వార్త మిర్రర్ : తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (టిఎస్ఐఐసి) చైర్మన్ గా కొనసాగుతున్న గ్యాదరి బాలమల్లు పదవీ కాలాన్ని మరో మూడేండ్ల పాటు సిఎం కెసిఆర్ గారు పొడిగించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ ను శుక్రవారం ప్రగతి భవన్ లో కలిసిన బాలమల్లు, తనకు తిరిగి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు బాంధవుడుగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



రంగారెడ్డి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి సాగునీటి కాలువల సాధనతో రైతుబాంధవుడిగా, పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఉచితంగా తన విద్యాసంస్థల్లో విద్యా దానం చేస్తున్న విద్యావేత్తగా, ఆపద అని దరిచేరితే కరుణ, జాలితో ఆదుకునే ఆపద్బాంధవులు గా అనుక్షణం కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్న నిస్వార్ధ నేత , మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



## ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల వార్తా మిర్రర్ : చిట్యాల పట్టణంలోని గీతాంజలి జూనియర్ కళాశాల 1999– 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సామ లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ చిట్యాలలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా లెక్చరర్లు సాగిశేల%శీ%ద్ర శర్మ మురళి ,జయప్రసాద్. వెంకటేశ్వర్లు, రాయన్నలు పాల్గొన్నారు. ఆనాడు చదువుకున్న విద్యార్థులు వివిధ హొదాల్లో ఉండడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, పర్వతం వేణు, సుజాత, రఘువీర్ రెడ్డి , శ్రీపాల్ రెడ్డి, కటకం హరికుమార్,శ్రీను, భవాని,సుచరిత, వెంకన్న ,సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అమ్మవార్లను దర్శించుకున లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

హస్తినాపురం వార్త మిర్రర్ : హస్తినాపురం ఈరోజు బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ హరిహరపురం కాలనీ లో గల శ్రీ త్రిశక్తి దేవస్థానం సందర్శించారు. అమ్మవార్లను దర్శించుకుని కుంకుమ అర్చన లో పాల్గొన్నారు.అనంతరం లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు గజ మాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంలో దేవాలయ ఛైర్మన్ విజయ భాస్కర్, మేనేజింగ్ ట్రస్టీ ఎన్ నారాయణ, కోశాధికారి కే. రవీందర్,వెంకటయ్య గారు,ఈశ్వర్ రాయుడు, రంగనాథం, ఏవీకే మూర్తి,సంతోష్ కుమార్ తదితరులున్నారు.



# బిజెపిలో చేరిన చిలువేరు జంగయ్య

వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి : టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిలువేరు జంగయ్య ఆ పార్టీకి రాజీనామాజీకి, బత్తుల మురళీకృష్ణ యాదవ్ నేతృత్వంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా చిలువేరు జంగయ్య మాట్లాడుతూ... మునుగోడులో బిజెపి విజయం అధ్యమని, టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్లలో మునుగోడు అభివృద్ధికి చేసింది శూన్యమని పేర్కొన్నారు. మునుగోడు ప్రజలంతా రాజగోపాల్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తన నాయకత్వంలో మరి కొంతమందిని బిజెపిలో త్వరలోనే చేర్పిస్తానని చిలువేరు జంగయ్య ఈ సందర్భంగా తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038